# సిపిఐ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని పబ్లిక్ గార్డెన్ లో గల గాంధీ విగ్రహానికి సిపిఐ రాష్ట్ర,జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి, నాయకులు మాలోత్ శంకర్ నాయక్, గుంటి రాజేందర్, దొమ్మటి ప్రవీణ్, పొనుగోటి రామూగోపాల్ చారి, పూజారి అమృతయ్య, రాసమల్ల కుమార్, కొడెపాక బాబు, తాటి కంటి మమత, జెట్టి కృష్ణ, కల్లేపల్లి రాజు, గోవింద్ మనోహర్, శ్రీకాంత్, జగన్ తదితరులు పాల్గొన్నారు.




ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 03 అక్టోబరు, 2026 | పేజీలు : 08


# సమన్వయంతో జాబ్ మేళా సక్సెస్ చేయాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ జాబితాలో ఉండేలా ఎన్నికల వ్యవస్థ పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఓటర్ జాబితా సవరణలు, ఫామ్6లో జరిగిన మార్పులు, ఓటర్ డేటా నిర్వహణ తదితర అంశాలపై భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అఖిలపక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ జాబితాలో ఉండేలా ఎన్నికల వ్యవస్థ పనిచేయాలని అన్నారు. ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల విషయంలో ప్రజలకు, రాజకీయ పార్టీలకు స్పష్టమైన సమాచారం అందించాలని కోరారు. ఫామ్6లో చేసిన మార్పులపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని, ఎన్నికల కమిషన్‌లోని ఇద్దరు కమిషనర్లు గత పది నెలల్లో పలు సందర్భాల్లో అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక పేర్కొందని అన్నారు. ఆ అభ్యంతరాలపై ఎన్నికల కమిషన్ వివరణ ప్రజలకు స్పష్టంగా అందించాలని డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అభ్యంతరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత వ్యక్తులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. టీజేఎస్ నాయకుడు కిరణ్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే ఓటర్ డేటా నిర్వహణలో పూర్తి పారదర్శకత అవసరమని అన్నారు. ఫామ్6, ఫామ్7, ఫామ్8 ద్వారా జరిగే చేర్పులు, తొలగింపులు, సవరణలకు సంబంధించిన సమాచారాన్ని రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం అధికారికంగా ఫామ్6ను కొత్త ఓటర్ల నమోదు కోసం, ఫామ్7ను తొలగింపు/అభ్యంతరాల కోసం, ఫామ్8ను సవరణలు చిరునామా మార్పుల కోసం ఉపయోగిస్తుందని పేర్కొంది.

**9న జరిగే జాబ్ మేళా ను విజయవంతం చేయాలి**

ఈనెల 9న భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించే జాబ్ మేళా ను నాయకులంతా సమన్వయంతో పనిచేసి జాబ్ మేళాను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు సమన్వయంతో పనిచేసి నిరుద్యోగులను పెద్ద ఎత్తున తరలించాలని కోరారు. జాబ్ మేళాలో సుమారు 20 వేల మంది పాల్గొనే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, పీసీసీ సభ్యుడు చల్లూరి మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుందర్, వెంకీ యాదవ్, పరమేశ్వరి, ప్రేమ్ కుమార్, కౌన్సిలర్లు పృధ్వి, స్వామి, సహదేవ్, అరుణ్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు పృధ్వి, చరణ్, శివ, సహదేవ్, శారద, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## అడవుల రక్షణతోనే
# పర్యావరణ సమతుల్యత



రేంజ్ ఆఫీసర్ ప్రసాద్ రావు

**ప్రజాపక్షం/గూడూరు:** అడవుల వన్యప్రాణుల పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని అటవీ శాఖ అధికారులు పేర్కొన్నారు.వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా గూడూరు మండల కేంద్రంలో అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అటవీశాఖ సిబ్బంది అధికారులు ర్యాలీలో పాల్గొని ప్రజలకు వన్యప్రాణుల ప్రాధాన్యతను వివరించారు.మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల మీదుగా ర్యాలీ కొనసాగింది.వన్యప్రాణులను కాపాడాలని అడవుల నరికివేతను అరికట్టాలని అక్రమ వేటకు స్వస్తి పలకాలని నినాదాలు చేస్తూ ప్రజలకు సందేశాన్ని అందించారు.అడవులు కేవలం వన్యప్రాణులకు ఆవాసాలు మాత్రమే కాకుండా మానవ జీవనానికి అవసరమైన పర్యావరణ సమతుల్యతకు ప్రధాన ఆధారమని అధికారులు వివరించారు. ర్యాలీ అనంతరం గూడూరు రేంజ్ ఆఫీసర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ అడవుల్లో వన్యప్రాణుల సంఖ్య తగ్గిపోవడం పర్యావరణంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని అన్నారు.అడవుల్లో జంతువుల సంచారానికి ఆటంకం కలిగించే విధంగా ఉచ్చులు అమర్చడం వంటి చర్యలకు పాల్పడటం చట్టవిరుద్ధమని తెలిపారు. వన్యప్రాణుల వేట అక్రమ రవాణా జంతువులకు హాని కలిగించే చర్యలపై అటవీశాఖ ప్రత్యేక దృష్టి సారించిందని ప్రసాద్ రావు తెలిపారు. వన్యప్రాణి వారోత్సవాల ద్వారా పాఠశాల విద్యార్థులు యువత గ్రామీణ ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం తీసుకురావడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు సెక్షన్ అధికారులు బీట్ ఆఫీసర్లు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఏఐటియుసి జిల్లా నేత కుడిక్యాల బాల్ మోహన్



**ప్రజాపక్షం/కొమురవెల్లి :** చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ చేనేత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా నాయకుడు కుడిక్యాల బాల్ మోహన్ డిమాండ్ చేశారు. ఇటీవల సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను కలిసి చేనేత కార్మికుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేత రంగానికి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించలేదని అన్నారు. త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని రెండేళ్లకు పొడిగించినప్పటికీ జియో ట్యాగ్ ఉన్న కార్మికులకు రూ.1,200, అనుబంధ కార్మికులకు రూ.800 చొప్పున జమ చేసి, ప్రభుత్వం కలిపి రూ.4,000 చెల్లించాల్సి ఉండగా రెండు నెలలకే నిలిపివేశారని ఆరోపించారు. చేనేత భరోసా కింద ఏడాదికి రూ.24 వేల చొప్పున నాలుగు విడతల్లో అందిస్తామని ప్రకటించి, ఒక్క విడతగా రూ.4,500 మాత్రమే ఇచ్చి మిగిలిన మొత్తాన్ని పెండింగ్‌లో పెట్టారని తెలిపారు. చేనేత బీమా కింద మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు నెల రోజుల్లోగా రూ.5 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

# ప్రపంచానికి ఆదర్శంగా మహాత్మా గాంధీ ఆశయాలు

## గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, కలెక్టర్లు

**ప్రజాపక్షం/హనుమకొండ:** మహాత్మా గాంధీ అనుసరించిన మార్గం, ఆశయాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... మహాత్మా గాంధీ 157వ జయంతి, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతిని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. గాంధీజీ అనుసరించిన శాంతియుత మార్గం ప్రపంచవ్యాప్తంగా నెల్సన్ మండేలా వంటి నేతలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, కుడా మాజీ చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ స్థానానికి డోలి సత్యనారాయణ పేరు ప్రకటించాలి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్,ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ జన సమితి (టీజేఎస్) అభ్యర్థిగా ఉన్నత విద్యావంతుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, వెనుకబడిన సంప్రదాయ మత్స్యకార గంగపుత్ర సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ డోలి సత్యనారాయణ గంగపుత్ర పేరును ప్రకటించాలని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర ఒక ప్రకటనలో కోరారు.తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన డాక్టర్ డోలి సత్యనారాయణ గంగపుత్రకు ఉన్నత విద్యతో పాటు సామాజిక సమస్యలపై అవగాహన, ప్రజా సమస్యల పట్ల నిబద్ధత ఉందని సంఘం పేర్కొంది. ముఖ్యంగా రాష్ట్రంలోని అత్యంత వెనుకబడిన సంప్రదాయ మత్స్యకార గంగపుత్ర సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించే అవకాశం కల్పించాలని కోరింది.ఈ మేరకు టీజేఎస్ నాయకత్వం సానుకూలంగా స్పందించి గంగపుత్ర సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర కోరారు.

## కుమ్మర సంఘం వెంకటాపూర్ మండల కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ములుగుః** ములుగు జిల్లా కుమ్మర సంఘం ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు కందికొండ అశోక్ ఆధ్వర్యంలో కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. మండల అధ్యక్షుడిగా కందికొండ మొగిలి, మహిళా అధ్యక్షురాలిగా చెల్పూరి ప్రమీల, ప్రధాన కార్యదర్శిగా తిమ్మాపురం నాగరాజు, ఉపాధ్యక్షులుగా చెల్పూరి రాజు, ఇజ్జిగిరి పద్మ, కోశాధికారిగా కందికొండ రమేష్, గౌరవ అధ్యక్షుడిగా శనిగరపు గణేష్, ప్రచార కార్యదర్శిగా ఆషాడపు కరుణాకర్ ఎన్నికయ్యారు.

కార్యవర్గ సభ్యులుగా ఇజ్జిగిరి ఐలమల్లు, మొగురంపల్లి రాజు, చిలుకూరి శ్రీకాంత్, కందికొండ సూర్యతేజను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి విజేందర్, గౌరవ అధ్యక్షుడు చిలుపూరి రాజ్‌కుమార్, జిల్లా కన్వీనర్ పైడిపాల కుమార్, ఉపాధ్యక్షులు మద్రిపల్లి రాజమౌళి, నాంపల్లి దేవేందర్, కోశాధికారి ఓదెల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలకు పండ్లు, బెడ్ పంపిణీ

**ప్రజాపక్షం/నర్సంపేట :** రోటరీ క్లబ్ నర్సంపేట ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు బొద్దిరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరం దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం రోటరీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు, బాలింతలందరికి పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ సిద్ధ సుధాకర్, సీనియర్ రోటరీ బాధ్యులు నామాల సత్యనారాయణ, రోటరీ పూర్వాధ్యక్షులు గుడిపూడి పవన్ కుమార్, రోటరీ సభ్యులు కొంతం నరేందర్, అర్షసపెల్లి మాధవరావు, శ్రీరామ్ కిరణ్, వంగ రాజేందర్, ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశం కుటుంబాన్ని పరామర్శించిన కొండా సురేఖ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ః** ఇటీవల తాళ్ల పద్మావతి లర్నెస్ ల్యాండ్ విద్యాసంస్థల అధినేత తాళ్ల మల్లేశం మృతి చెందగా, విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొండా సురేఖ చార్‌బౌలిలోని లర్నెస్ ల్యాండ్ కాలరీలో గల మల్లేశం ఇంటికి శుక్రవారం చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎన్నో విద్యాసంస్థలు స్థాపించి వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేసిన మల్లేశం మరణం విద్యార్థులకు తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉంటూ విద్యాసంస్థల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, కాంగ్రెస్ నాయకులు క్యాతం రవీందర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విబి–జీ రామ్‌జి పథకాలపై మండలంలో గ్రామసభలు




**ప్రజాపక్షం/వేలేరు:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ఉపాధి అవకాశాల కల్పన,మౌళిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విబీజి రామ్ జీ పథకాలపై మండలంలోని గ్రామపంచాయితీ కార్యాలయాలలో గ్రామసర్పంచ్‌ల అధ్యక్షతన గాంధీ జయంతీని పురస్కరించుకొని గ్రామ సభలు నిర్వహించారు.గుండ్లసాగర్‌లో సర్పంచ్ టి మానస శివ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించగా గ్రామాన్ని మధ్యపాన రహితంగా చేయాలని గ్రామంలోని మహిళలు తీర్మాణం చేసి వినతి పత్రం సమర్పించగా అదేగ్రామానికి చెందిన మాజీసర్పంచ్ గాదె ధర్మారెడ్డి గ్రామపంచాయితీకీ సంబందించిన భూమిని గ్రామానికి చెందిన కొంత మంది దురాక్రమణకు పాల్పడే అవకాశం ఉన్నందున ఇటీవలే జిల్లా కలెక్టర్ కు వినతి సమర్పించగా ఎంపిడిఓ పరిశీలన చేశారని ఇట్టి గ్రామపంచాయితీ భూమిని గ్రామపంచాయితీ పాలక వర్గం,గ్రామస్తులు కాపాడాలని గ్రామసర్పంచ్‌కి వినతి పత్రం సమర్పించారు.వేలేరులో బిల్ల యాదగిరి,మల్లికుదుర్లలో సర్పంచ్ జక్కుల మౌనిక సంపత్ యాదవ్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో వివిధ గ్రామాలలోని పాలక వర్గం సభ్యులు,పంచాయితీ కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు ముందే పనులపై నజర్



**ప్రజాపక్షం/ నర్సంపేట:** రాబోయే బతుకమ్మ పండుగ సందర్భంగా 10వ వార్డు పోచమ్మ ఆలయం వద్ద ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టేందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీ లక్ష్మి రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్, 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలకు హాజరయ్యే మహిళలు, ప్రజలకు అవసరమైన తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలు, రహదారి సౌకర్యం, చెత్త తొలగింపు, పార్కింగ్, ఇతర మౌలిక వసతులపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. పండుగకు ముందే అవసరమైన పనులను గుర్తించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత మున్సిపల్ సిబ్బందికి సూచించారు. బతుకమ్మ వేడుకలు జరిగే ప్రాంతంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా పారిశుద్ధ్య చర్యలు చేపట్టడంతో పాటు, మహిళలు, వృద్ధులకు అనుకూలంగా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందంగా, ప్రశాంతంగా జరుపుకునేలా ప్రజా సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మున్సిపాలిటీ తరపున అవసరమైన అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 23 వార్డు కౌన్సిలర్ వేల్పుల శ్రీలత, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ట్రై సిటీస్ హాఫ్ మారథాన్ పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** క్రెడాయ్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "ట్రై సిటీస్ హాఫ్ మారథాన్–2026, ఎడిషన్–2" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ యువజన నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 17న హనుమకొండ లోని కాళోజీ కళాక్షేత్రం గ్రౌండ్స్ నుంచి మారథాన్ ప్రారంభం కానుందని,ఇందులో 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్,ఉదయం 5.30కి, 10 కిలోమీటర్లు ఉదయం 6.15కి, 5 కిలోమీటర్ల రన్ 7.30 కి ఫన్ రన్ పేరిట నిర్వహించనున్నట్లు తెలిపారు. యువతలో ఆరోగ్యం, ఫిట్‌నెస్ పై అవగాహన పెంపొందించడం తో పాటు వరంగల్ ట్రై సిటీస్ లో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ మారథాన్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరుస వడ్ల బాలాజీ, సందీప్ రెడ్డి, బోడ జీవన్,రోషన్,బండి శ్రీరామ్ పాల్గొన్నారు.

## మహిళా కారాగారంలో ఖైదీల సంక్షేమ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/నర్సంపేట:** పట్టణంలోని ప్రత్యేక మహిళా కారాగారంలో ఖైదీల సంక్షేమ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నర్సంపేట కోర్టు న్యాయాధిపతులు ప్రతీక్ సిహాగ్, మహమ్మద్ యూసఫ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఖైదీలను ఉద్దేశించి ప్రసంగించారు. ఖైదీలు ఆత్మస్థైర్యంతో ఉండి, భవిష్యత్తుపై ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఈకార్యక్రమంలో జైలు అధికారులు, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## పిఇటి మైసయ్యకు సన్మానం



**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** ఎంతోమంది విద్యార్థులకు క్రీడా నైపుణ్యం నేర్పించి ఉన్నతమైన ఉద్యోగాలకు బాసటగా నిలిచిన పీఈటీ మైసయ్యను పలువురు సన్మానించారు. మండలంలోని మల్లక్ పల్లి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఉద్యోగ పదవి విరమణ పొందిన మైసయ్య అభినందనలు తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శాగంటి శ్రీనివాస్, మాదం మహేందర్ లు మైసయ్యను ఘనంగా సన్మానించారు.

## పోరాటాల వేగుచుక్క ...

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడే, సంగం సిఐటియు అని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు.శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ లోని టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ కార్యాలయంలో పుల్లా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలపై సిఐటియు నిరంతరం పోరాడుతుందని వారి సమస్యల పరిష్కారంలో ఉద్యోగ కార్మికులకు అండగా ఉంటూ ముందు భాగాన నిలుస్తుందని అలాంటి సిఐటియు సంఘంలో శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ విలీనం కావడం చేరడం శుభపరిణామం అని అన్నారు.రాబోవు కాలంలో ఐక్య ఉద్యమాల ద్వారా పిఆర్సి ని సాధించుకోవడం కోసం పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు. యూనివర్సిటీలో ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరినీ క్రమబద్ధీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలకు యూజీసీ నిధులను పెంచి యూనివర్సిటీల బలోపేతం కోసం పాటుపడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేయూ సిఐటియు నాయకులు కే చిరంజీవి, రవి కుమార్, రామచందర్, శోభన్,రణధీర్ లతోపాటు ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మృతులు మద్రి రాములు, మద్రి కోటయ్య,కొలనుపాక శ్రీరాములు, కొలనుపాక లింగమూర్తి కుటుంబాలను బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాపుల మరి లక్ష్మణ్ బాబు శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన ఆయన భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోవింద నాయక్, తాటి కృష్ణ, భూక్యా జంపన్న, చంటి భద్రయ్య, అబ్బ గోపాల్ రెడ్డి, చింతిరెడ్డి అనోజ్ రెడ్డి, సోమిడి రవి, బోయిని రవి, వీరబోయిన సాంబయ్య, జనగాం రవీందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ మైన తాగు నీరు ఐజల్ వాటర్

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** ఐజల్ వాటర్ స్వచ్ఛమైన త్రాగునీరు అని గ్రామస్థులకు 5 రూపాయలకే వాటర్ ని అందిస్తున్న ఐజల్ సంస్థ వారిని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ అభినందించారు. శుక్రవారం వెంకటాపూర్ గ్రామంలో ఐజల్ వాటర్ ప్లాంటును సర్పంచ్ సుగుణ ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ సుగుణ మాట్లాడుతు స్వచ్ఛమైన తాగునీరు లేకపోతే ప్రజలు అనారోగ్యాల భారిన పడే అవకాశం ఉందని అన్నారు.అతి తక్కువ ధరకు వాటర్ ను అందజేస్తున్న ఐజల్ వాటర్ ను తాగాలని గామస్థులకు సూచించారు. అలాగే గ్రామానికి ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా తామున్నామనే సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అన్నే వేన రాజు,రామప్ప ఆలయ చైర్మన్ మిలుకూరి ఐలయ్య,యన్‌యస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి కోటి ,గ్రామ కమిటీ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, వార్డు మెంబర్లు నల్ల కోటి,భానోతు సునీల్,గుర్రం తిరుపతి,కంది కొండ మొగిలి, ఐజల్ వాటర్ ప్లాంట్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ రాజేశ్వర్ రావు,ఆపరేటర్ ఆకుల రామకృష్ణ ,కాంగ్రెస్ నాయకులు చీకుర్తి రమేష్,మెట్టు సురేష్,కనుకుంట్ల భిక్షపతి,రెడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మన్‌పహాడ్ గ్రామంలో గ్రామసభ

ప్రజాపక్షం/దేవరుప్పుల: మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకుని మండలంలోని మన్‌పహాడ్ గ్రామంలో గ్రామసభ ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పోరుపల్లి బాలమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గ్రామాభివృద్ధి, ప్రజల అవసరాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా వీబీజీ రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకం చేపట్టాల్సిన కొత్త పనులను రైతులు, గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా గుర్తించి వాటికి సబంధించి గ్రామసభలో తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి ప్రశాంత్ ఆచార్య, ఉప సర్పంచ్ యాకయ్య, శ్రీనివాస్, వార్డు సభ్యులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# హక్కుల కోసం నర్సింహులు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

ప్రజాపక్షం/పాలకుర్తి: బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నల్ల నర్సింహులు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. నల్ల నర్సింహులు శత జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని నర్సింహులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, విప్లవ సింహం నర్సింహులు ప్రజల కోసం పోరాడిన ధైర్యవంతుడైన పోరాట యోధుడన్నారు. వారి త్యాగాలను స్మరించుకోవడం మన సామాజిక బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి డైరక్టర్‌గా పింగిలి ఇంద్రారెడ్డి

ప్రజాపక్షం/తరిగొప్పుల: చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి డైరక్టర్‌గా మండల కేంద్రానికి చెందిన పింగిలి ఇంద్రారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతను అప్పగించినటువంటి నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్‌ను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదగిరి, మధుసూధన్ రెడ్డి, లూకా, వీరన్న, చంద్రయ్య, పోశయ్య, నిత్యానందం, రవి, నరసింహులు, నవీన్ కుమార్, పాల్గొన్నారు.

# మున్సిపల్ కంప్యూటర్ ఆపరేటర్ల రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీకాంత్

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: తెలంగాణ రాష్ట్రంలోని వివిధ మున్సిపల్ కార్యాలయాల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లో సమావేశమై తెలంగాణ మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా జిడబ్ల్యూఎంసికి చెందిన మియాపురం శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా పి గాయత్రి, కార్యదర్శుల వరయోగుల నరేష్, ధరణికోట సంతోష్, కోశాధికారి బేలా చరణ్ కుమార్, సహ కోశాధికారిగా రంగు యుగేందర్ ఎన్నికయ్యారు. నాగ కిరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆర్ ప్రశాంత్ బాబు, ఎన్ నరేష్, మీడియా కన్వీనర్లుగా ఎండి ఇబ్రహీం అలీ, వి హరీ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాజేష్, మహేష్‌కుమార్, క్రాంతికుమార్, జగదీశ్వర్‌రెడ్డి, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దేవుడికి సేవ చేసే అదృష్టం అందరికీ రాదు



ప్రజాపక్షం/పరకాల: దేవుడికి సేవ చేసే అదృష్టం అందరికీ రాదని, అలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నట్లయితే ప్రజల మనసుల్లో నిలిచిపోతారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని ప్రముఖ శైవ దేవాలయం కుంకుమేశ్వర ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేవుడికి సేవ చేయడం అంటే ప్రజలకు చేసినట్లేనని ఎమ్మెల్యే అన్నారు. రెండవసారి ఎన్నికైన ప్రతి కమిటీ సభ్యుడు అంకితభావంతో పనిచేసి ప్రజల మనసు గెలుచుకోవాలి అన్నారు. రోజువారీగా ఇచ్చే సమయంలో కొంత భాగం అయిన ఆలయ అభివృద్ధి కోసం మంచి మంచి ఆలోచనలు చేసి అభివృద్ధికి పాటుపడాలని ఆయన కమిటీ సభ్యులను కోరారు. రెండవ పర్యాయం కుంకుమేశ్వర ఆలయం కమిటీ చైర్మన్ గా కొలుగూరి రాజేశ్వరరావు కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలియజేశారు. ఆలయానికి చెందిన భూములను కాపాడడం జరిగిందని అదేవిధంగా ఆ భూమిలో చిరు వ్యాపారులకు అవకాశం ఇచ్చి దాని ద్వారా వచ్చిన ఆదాయాన్ని దేవాలయ అభివృద్ధికి ఖర్చు చేయాలని ఆయన సూచించారు. ప్రముఖ శైవ దేవాలయంగా అభివృద్ధి చెందుతున్న కుంకుమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయలు తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. దాంతో ఆలయ రూపురేఖలు మార్చి ఆలయాన్ని అత్యంత సుందరంగా అభివృద్ధి కరంగా మార్చే పనిని కమిటీ సభ్యులు చైర్మన్ చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ చైర్మన్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఆలయ కమిటీ సభ్యులు తోట రవితోపాటు కమిటీ సభ్యులు పట్టణ ప్రముఖులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తీగలవేణిలో ఘనంగా గ్రామసభ



ప్రజాపక్షం/గూడూరు: మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని గూడూరు మండలం తీగలవేణి గ్రామపంచాయతీ పరిధిలో వీబీజీ రామ్ జీ గ్రామ సభను గురువారం ఘనంగా నిర్వహించారు.గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామసభలో భాగంగా స్వచ్ఛతా హిసేవ కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రతి కుటుంబం తమ ఇంటి నుంచి వెలువడే చెత్తను బాధ్యతగా నిర్వహించాలని సూచించారు.ముఖ్యంగా తడి చెత్త పొడి చెత్తను వేర్వేరుగా విభజించి చెత్త సేకరణకు సహకరించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేసుకునే అవకాశం ఉందని పొడి చెత్తను ప్రత్యేకంగా సేకరించి రీసైక్లింగ్‌కు పంపించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని వివరించారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తీగల వేణి సర్పంచ్ దారవత్ రాజునాయక్ ప్రజాప్రతి నిధులు పేర్కొన్నారు. అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు సర్పంచ్ రాజు నాయక్ స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి కుటుంబానికీ అందేలా రేషన్ కార్డులు ప్రాధాన్యతను వివరించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ శోభ నాగేందర్ వార్డు సభ్యులు వసంత లక్ష్మీ మహేందర్ పృథ్వీరాజ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ సంఘీభావం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : నేషనల్ జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్స్ లోని గాంధీ విగ్రహం ఎదుట నిర్వహించిన ప్రదర్శనకు ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు గౌరు రాజిరెడ్డి, సుంకరి రవికుమార్, గాడి పల్లి రాజిరెడ్డి, కరీం, రమణారెడ్డి తదితరులతో కలిసి జర్నలిస్ట్ మిత్రులకు శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన జర్నలిస్టులకు ఆయన మద్దతు ప్రకటించారు.నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, సమాజంలో జరిగే ప్రతి ముఖ్యమైన సంఘటనను ప్రజలకు తెలియజేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛాయుతమైన, బాధ్యతాయుతమైన జర్నలిజం మరింత బలోపేతం కావడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని నిమ్మల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# హెల్త్ క్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని,నాగరాజు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 58వ డివిజన్ రోజ్ గార్డెన్ లో వడ్డేపల్లి దళిత సంక్షేమ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఫాదర్ కొలంబో ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మెడికవర్ హాస్పిటల్ వారిచే ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ మెగా హెల్త్ క్యాంపు ను శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు కేఆర్ నాగరాజు,డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గాంధీ జయంతిని కేవలం జయంతి కార్యక్రమంగా కాకుండా ప్రజలకు సేవ చేసే రోజుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. గాంధీజీ చూపిన శాంతి, అహింస, సేవా మార్గాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మహాత్మా గాంధీతో పాటు ఆయన కుటుంబం దేశం కోసం చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, పేదలకు సహాయ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి మేలు చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలకు అవసరమైన సమయంలో తమ వంతు సహాయం అందించడమే నిజమైన ప్రజాసేవ అని ఎమ్మెల్యే నాయిని అన్నారు. వడ్డేపల్లి దళిత సంక్షేమ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు.భవిష్యత్తులోనూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సుధాకర్, నాగరాజు, రవీందర్, మేరీ, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, దళిత సంక్షేమ గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/జనగామ: జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి హక్కులు, భద్రత, సామాజిక, ఆర్థిక సంక్షేమానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఇండియన జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జనగామ గాంధీ చౌరస్తా నుంచి జర్నలిస్టులు ర్యాలీగా బయల్దేరి మహాత్మగాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ గాంధీ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పార్వంది వెంకటస్వామి, జిల్లా కోశాధికారి సంతోష్, శేషాద్రి, కిరణ్, పాల్గొన్నారు.

# నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/దేవరుప్పుల: పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్ల సత్యనారాయణ తల్లి నల్ల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న దావెర అనిల్‌కుమార్ శుక్రవారం కోల్కొండలోని వారి ఇంటికి వెళ్లి లక్ష్మి పార్థీవదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు నల్ల శ్రీరామ్, ధర్మారెడ్డి, సురేష్‌బాబు, పాండు, కృష్ణ, భాస్కర్, రాజేందర్, గణేష్, సుధాకర్ రెడ్డి, సర్పంచ్ భాస్కర్, ఉపసర్పంచ్‌లు కొండయ్య, రమేష్, నాయకులు నరేందర్, రాజయ్య, బిక్షపతి, తదితరులున్నారు.

# శిలాఫలకాలు అక్కడ.. పనులు ఎక్కడా?

ప్రజాపక్షం/తరిగొప్పుల: నూతనంగా ఏర్పడిన తరిగొప్పుల మండలంలో అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని తాజా మాజీ జెడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్ రెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రంలో గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శిలాఫలకానికే పరిమితం చేశారని ఇప్పుడు కూడా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కేంద్రంలో కాకుండా తరిగొప్పుల మండల కేంద్రంలో ప్రారంభం చేస్తే మండల ప్రజలకు భరోసా ఉంటుందని అలా కాకుండా జిల్లా కేంద్రంలో ప్రారంభించడం ఏంటని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ప్రజల సౌకర్యాల కోసం చిన్న మండలాలు ఏర్పాటుచేస్తే కనీసం ప్రజలకు తెలియకుండా జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేయడమంటే ప్రజలను అవమానించడం అని ఆవేదన వ్యక్తం చేశారు. శిలాఫలకాలకే పరిమితం కాకుండా తొందరలోనే పనులు ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా త్వరగా ఏర్పాటుచేయాలని లేనియెడల బారాస పార్టీ ఆధ్వర్యంలో పెద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రజల ముందు చేసే పనులను వారికి వివరించి తెలుపుతామని హెచ్చరించారు.

# భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జక్కుల మల్లికార్జున్

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: భీమదేవరపల్లి మండలం ప్రెస్ క్లబ్ ఎన్నికలు శుక్రవారం నాడు ముల్కనూర్ లో ప్రెస్ క్లబ్ సభ్యుల సమన్వయంతో ఎన్నికలను నిర్వహించారు. భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రజాపక్షం రిపోర్టర్ జక్కుల మల్లికార్జున్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. అలాగే ప్రధాన కార్యదర్శిగా కొండ్రాజు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా అలుగు రమేష్, కోశాధికారిగా కాశిరెడ్డి ఆదిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ ప్రెస్ క్లబ్ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా అరకాల అజయ్ కుమార్ వ్యవహరించారు. ప్రెస్ క్లబ్ సభ్యులుగా జాన రమేష్, గౌడ బాలాజీ, సురేందర్, గుడి కందుల కిషోర్, మాదుగుల రాజ్ కుమార్, బుర్ర స్వామి గౌడ్, గుడికందుల విజయ్ కుమార్, చింత ఐలయ్య, శ్యాం కుమార్, సంపత్ కుమార్ మొదలగువారు కొనసాగుతున్నారు.

## అహింసే ఆయుధంగా పోరాటం చేసిన మహాత్ముడు గాంధీ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** అహింసే ఆయుధంగా పోరాటం చేసిన మహాత్ముడు మహాత్మ గాంధీ అని పలువురు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని మహాత్మగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ మంజుల భాస్కర్, నాయకులు కుమార స్వామి, శ్రీనివాస్, యాకాంతరావు, ఆదినారాయణ, సంపత్, ఎల్లయ్య, ఐలేష్, భాస్కర్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

### జఫర్‌గడ్‌లో



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:**మహాత్మగాంధీ ప్రజలకు దారిచూపిన శాంతి మార్గం అనుసరణీయమని ఆర్యవైశ్య సంఘం మండల శాఖ అధ్యక్షులు అంచూరి యుగంధర్, వాసవి క్లబ్ అధ్యక్షులు రేవూరి శ్రీనివాస్ అన్నారు. మహాత్మగాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన జఫర్‌గడ్‌లో గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజి సూచించిన శాంతి మార్గాన్ని ప్రపంచ దేశాలు పాటించినట్లయితే ప్రజలంతా శాంతియుత, ఆనందకరమైన జీవితాన్ని గడిపే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గందె సోమన్న,దాంశెట్టి సోమన్న, బోనగిరి శ్రవణ్‌కుమార్, ఇమ్మడి అశోక్, బజ్జూరి సుధీర్, ఇమ్మడి అనిల్, బజ్జూరి సంతోష్ కుమార్, బెలిదె పూర్ణచందర్, హరిశంకర్, రమేష్, రాజు, సురేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మకూరులో

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** ఆత్మకూర్ తాసిల్దార్ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జన్మదిన పురస్కరించుకొని స్వాతంత్ర సమర యోధుల కు ఘనమైన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ ఎన్. జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో త్యాగతానుల ఫలితమే స్వాతంత్ర ఫలితం అన్నారు. మహాత్మ గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి లాంటి మహనీయులు అహింస మార్గంలో స్వాతంత్ర్య సమరాన్ని నడిపి భారత దేశానికి బ్రిటిష్ పాలన నుండి విముక్తి కలిగించారని, ఆ మహనీయుల జన్మదిన వేడుకలు జరుపుకోవడం, వారికి నివాళుల ర్పించడం ప్రతి భారతీయుని బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ మమత, కా ర్యాలయ సిబ్బంది, జిపిఓలు, విఆర్ఏలు పాల్గొన్నారు.

### కమలాపూర్‌లో

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలలో గాంధీ జయంతిని పురస్కరించుకోని గాంధీజీ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, అధికారులు,ఆయా గ్రామాల సర్పంచులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, గాంధీజీ చూపిన అహింస, సత్యం మార్గాలనే ఆచరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ పబ్బు సతీష్, పాలకమండలి, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఐలయ్య, మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, జనగాని శివ కృష్ణ, ఆకినపల్లి బిక్షపతి, గట్టు శ్రీధర్, కిన్నెర కృష్ణ మూర్తి, కార్యదర్శి జన్ను యాకయ్య, అబ్బరవేణి అనిల్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ చిరస్మరణీయులు



**ప్రజాపక్షం/వరంగల్:** బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం సత్యాగ్రహమే ఆయుధంగా పోరాడిన మహాత్మా గాంధీ చిరస్మరణీయులని బికెఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటి పాముల వెంకట్రాములు అన్నారు. మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా శుక్రవారం వరంగల్ కొత్తవాడలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు ప్రసంగిస్తూ గాంధీ నిరాడంబర జీవితం ఆదర్శనీయమన్నారు. గాంధీ గారు ప్రవచించిన శాంతి, అహింసా సిద్ధాంతాలు ప్రపంచ గతినే మార్చి వేశాయన్నారు. అంటరానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా వారు చేసిన పోరాటం వెలకట్టలేనిదన్నారు. కుల మతాలకతీతంగా ప్రజలందరూ శాంతియుతంగా జీవించాలని బోధించారన్నారు. మత సామరస్యాన్ని కాపాడడానికి వారు చేసిన కృషి మరువరానిదన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల విధానాలతో నేడు ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. గ్రామ స్వరాజ్యాన్ని గ్రామాల అభివృద్ధిని గ్రామీణ ప్రజల బాగోగులను గాంధీ కోరుకుంటే నేటి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి కోట్లాదిమంది వ్యవసాయ కూలీల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ఇప్పటికైనా ఆ చట్టాన్ని పునరుద్ధరించి అమలు జరపాలన్నారు. అధిక ధరలు, నిరుద్యోగం, అవినీతి, లంచగొండితనం అంతులేకుండా పెరిగిందన్నారు. మతోన్మాదం పెచ్చు పెరిగి దేశ సమగ్రతకు భంగం వాటిల్లు తున్నదన్నారు. గాంధీ కలలుగన్న సమ సమాజ నిర్మాణం కోసం మరో స్వాతంత్ర్య పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు సమైక్యంగా పోరాడేందుకు సిద్ధం కావాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మనుబోతుల కుమార్, సామల రమేష్, సుమన్, సయ్యద్ హాఫీజ్, ఎం శ్రీకర్, ఎండి అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

### నర్సంపేటలో




**ప్రజాపక్షం/నర్సంపేట:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నర్సంపేట మున్సిపాలిటీ 16వ వార్డు పరిధిలో ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం ప్రతి రోజూ సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను 16వ వార్డు కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్ శుక్రవారం సన్మానించారు. ఈసందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గాలతో పాటు స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తూ, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమన్నారు. ఈ సందర్భంగా వీధుల శుభ్రత, ఇంటింటి చెత్త సేకరణ, డ్రైనేజీలు, మురుగు కాలువల శుభ్రత, చెత్త రవాణా తదితర పారిశుద్ధ్య సేవల్లో నిత్యం పనిచేస్తున్న కార్మికులను గుర్తించి శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు, 16వ వార్డులకు చెందిన పారిశుద్ధ్య కార్మికులు జవాన్ కొర్ర వీరన్న, తెప్ప రాజయ్య, సుంచు అజయ్, దూదేలా రవీందర్, పెరుమాండ్ల రజిత, యశోద, బానోతు వీరన్న, తనుగుల మహేందర్, బిల్ కలెక్టర్ నల్ల మహేందర్, ఎలక్ట్రీషియన్ లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, కొర్ర విజయ, సిఏ కేదారి, ఆశా వర్కర్ జయసుధ, మాజీ ఎంపిటిసి మచ్చిక నర్సయ్య, బుర్రి ఆంజనేయులు, పెరుమాండ్ల కట్టస్వామి, బుర్రి సాగర్, సాదుల అశోక్, సోమర్తి రాజు, కందికొండ నర్సింహస్వామి, రుద్రారపు శ్రీను, ముప్పారపు గణేశ్, పల్లె ప్రశాంత్, తనుగుల సుధాకర్, నల్ల మోహన్, రుద్రారపు భిక్షపతి, తనుగుల శ్రీకాంత్, జవాజీ కుమారస్వామి, జవాజీ రమేష్, దౌడు సుజయ్, పెరుమాండ్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ములుగులో



**ప్రజాపక్షం/ములుగు:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని ములుగు జిల్లా పోలీసు సాయుధ బలగాల కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి డిఎస్‌పి రవీందర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా ఎస్‌పి కేకాన్ సుధీర్ రామ్‌నాథ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని, అహింసా సిద్ధాంతానికి మార్గదర్శకులుగా నిలిచారని అన్నారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింస, శాంతి సామరస్య సూత్రాలు, నేటి తరానికి కూడా మార్గదర్శకాలని పేర్కొన్నారు. ఈ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమాజంలో శాంతి ఐక్యమత్యం మరింత బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి ఇన్స్‌స్పెక్టర్ ప్రతాప్, ఆర్ఐలు స్వామి, వెంకటనారాయణ, తిరుపతి, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### గూడూరులో



**ప్రజాపక్షం/గూడూరు:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని 41 గ్రామపంచాయతీల పరిధిలో శుక్రవారం గాంధీ జయంతి వుడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద మహాత్మా గాంధీ చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు పంచాయతీ సిబ్బంది అధికారులు గ్రామస్థులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. దేశానికి స్వాతంత్రం సాధించేందుకు మహాత్మా గాంధీ చేసిన పోరాటం అహింసా మార్గంలో ఆయన సాగించిన ఉద్యమం సత్యం అహింస సిద్ధాంతాల గురించి పలువురు వివరించారు. గ్రామల అభివృద్ధితో పాటు ప్రజలల్లో ఐక్యత శాంతి స్వచ్ఛత సామాజిక బాధ్యత వంటి అంశాలపై గాంధీజీ చూపిన మార్గం నేటి తరానికి స్పూర్తిదాయకమని పేర్కోన్నారు.గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని గ్రామాల పరిశుభ్రతతో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మండలంలోని 41 గ్రామపంచాయతీల్లో ఒకేసారి గాంధీ జయంతి కార్యక్రమాలు నిర్వహించడంతో ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమంలో గూడూరు సర్పంచ్ లు వాంకుడోత్ సునీత కోమ్మాలు నాయక్ బండ కృష్ణి దారవత్ రాజు పూర్ణచందర్ కార్యదర్శిలు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ రంగశాయిపేట 42వ డివిజన్ కోమటివాడలో శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ మంత్రి, ఎంఎల్‌సి బస్వరాజ్ సారయ్య, కుడా చైర్మన్ గుండు సుధారణి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నల్లగొండ రమేష్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ గాంధీజీ చూపిన అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాలు నేటి సమాజానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేందర్, బస్వరాజ్ శిరీష శ్రీమాన్, గుండు పూర్ణచందర్, రజక సంఘం పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### నెక్కొండలో

**ప్రజాపక్షం/నెక్కొండః** గాంధీ జయంతి, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని నెక్కొండ తహసీల్దారు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. తహసీల్దారు వేముల రాజ్ కుమార్ మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం ఉద్యమంలో గాంధీ చూపిన అహింసామార్గం, దేశ నిర్మాణంలో లాల్‌బహదూర్ శాస్త్రి అందించిన సేవలను స్మరించుకున్నారు. వారి ఆశయాలు, దేశం పట్ల చూపిన నిబద్ధత నేటి తరానికి స్పూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు పల్లకొండ రవి, రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ హంస నరేందర్, జున్నోతుల శ్యామ్, ధరణి కంప్యూటర్ ఆపరేటర్ మణి, లాక సూరయ్య, కర్ణకంటి రాజేష్, ఒగ్గుల సుధాకర్, పాల్గొన్నారు.

### ములుగులో




**ప్రజాపక్షం/ములుగు:** మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని వెంకటాపూర్‌లోని వేదవ్యాస ఉన్నత పాఠశాలలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజి సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత వంటి ఉన్నత విలువలను సమాజానికి అందించారని అన్నారు. విద్యార్థులు గాంధీజీ ఆశయాలను అర్థం చేసుకుని నిత్య జీవితంలో ఆచరించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు విజయ్, భవాని, విద్యార్థులు గాంధీజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### జనగామలో

**ప్రజాపక్షం/జనగామ:** గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా మహాత్మగాంధీ ఘాట్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డీసీసీ కార్యాలయంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు. సత్యం, అహింస, క్రమశిక్షణ, దేశభక్తి వంటి వారి ఆదర్శాలను పాటించాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మి నారాయణ, వైటీడీఏ మెంబర్ డా. లక్ష్మి నారాయణ, మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి, కౌన్సిలర్లు, నాయకులు సత్యనారాయణ రెడ్డి, సుధాకర్, కరుణాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజమౌళి, సిద్దారెడ్డి, అన్వర్, ప్రవీణ్, మల్లేష్, ఇందిర, మాజీద్, అప్సర్, జాయ మల్లేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సురేష్



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఇష్ట బోయిన సురేష్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కాళేశ్వరం ఎస్ఐగా విధులు నిర్వహించిన తమాషారెడ్డికి ఆసిఫాబాద్ బదిలీ కావడంతో ఆయ న స్థానంలో సురేష్‌ను నియమించారు. సురేష్ గతంలో భూపాలపల్లి డీసీఆర్‌బీలో విధులు నిర్వహిస్తూ కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సురేష్‌ను పోలీస్‌స్టేషన్ సిబ్బంది శాలువాతో సన్మానించి స్వా గతం పలికారు.

## గణపురం గీతా సొసైటీలో నూతన సభ్యత్వాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/గణపురం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అతి పెద్ద గౌడ సొసైటీ అయిన గణపురం గీతా సహకార సంఘంలో తమకు నూతన సభ్యత్వాలకు అవకాశం కల్పించాలని గౌడ యువకులు శుక్రవారం ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా సొసైటీ ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుండగా గౌడ యువకులు సమావేశంలో తమకు సంఘంలో సభ్యత్వాలు ఇవ్వాలని పెద్ద మనుషుల దృష్టికి తీసుకెళ్ళారు. సభ్యత్వాల విషయమై పెద్ద మనుషుల నుండి సానుకూల స్పందన రాకపోవడంతో సమావేశ స్థల ం నుండి నేరుగా ప్రధాన రహదారి వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. తమకు వారసత్వ సభ్యత్వాలు ఇవ్వాలని గౌడ యువకులు అందరికీ సొసైటీలో అవకాశం కల్పించాలని ఈ కార్యక్రమంలో సుమారు వందమందికి పైగా గౌడ యువకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల లేని గ్రామంలో పెద్దంపల్లిని తీర్చిదిద్దాలి

**ప్రజాపక్షం/టేకుమట:** గాంధీ జయంతిని పురస్కరించుకొని ్ధరస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, బాలికలు, మహిళలు, చిన్నారుల భద్రత బాలల హక్కులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలేఖ సతీష్‌రావు, ఉప సర్పంచ్ శాస్త్రాల సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి స్వామి, వార్డు సభ్యులు కుమారస్వామి, కన్నూరు సదయ్య, చిట్యాల ప్రమీల పోషాలు, గ్రామస్తులు, శానిటేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

**గణపురంలో**

గాంధీ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 2న గణపురం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. బాల్యవివాహాలు లేని గ్రామంగా గణపురంను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, ఇందుకోసం బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి, బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణకు గ్రామంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి శనిగరపు నవీన్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, వార్డు సభ్యులు తిక్కా సంపత్, అనిల్, శానిటేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు











**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులను గుర్తించి,వాటిపై చర్చించి పలు తీర్మానాలు చేసారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరిత,ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి,వార్డు సభ్యులు,కార్యదర్శి స్వాతి, వివోఏ లక్ష్మి,గ్రామస్తులు,ఉపాధి హామి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రత్నం, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకొని దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొనియాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోమహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ కాలనీలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, పీసీసీ సహదేవ్, అరుణ్ రావు, బొద్ద రాజేష్, శ్రీనివాస్, శారద, చల్ల రేణుక, జంబోజు పద్మ, ఆఫీస్ హైమద్ పాల్గొన్నారు. ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నాయకులు సురేష్, రాజు, నాగరాజు, విజయభాస్కర్, అఖిల్, సాయి, రత్నాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పృధ్వి, చరణ్, శివ, సహదేవ్, శారద, అశోక్ తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా నాయకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సెగ్గం సిద్ధు, మాదాసి తిరుపతమ్మ, వాసాల రవి, కౌన్సిలర్లు,అర్బన్ యూత్ నాయకులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చిట్యాల:** మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పింగిళి జ్యోతి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా నాయకులు చిలుకల రాయకోమురు, చిట్యాల టౌన్ అధ్యక్షుడు గంగాధర రవీందర్, సర్పంచ్‌లు కొడారి అశోక్, పర్లపల్లి రవి, మాజీ ఎంపిటిసి కట్కూరి పద్మ నరేందర్, ఉప సర్పంచ్ ఫోరం మండలాధ్యక్షుడు ముద్దన నాగరాజు, సీనియర్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఏకు కిషన్, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారం సదానందం, సర్పంచ్‌లు కుర్రె మల్లయ్య, కూర వెంకట రాజిరెడ్డి, నేరెళ్ల రామకృష్ణ, గంధం సారయ్య, కాంగ్రెస్ నాయకులు ఎలవేన రాజేందర్, బిక్కినేని సంపత్‌రావు, నవీన్, అంబాల రమేష్, సంపత్, ఉప సర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారం సదానందం, సర్పంచ్‌లు కుర్రె మల్లయ్య, కూర వెంకట రాజిరెడ్డి, నేరెళ్ల రామకృష్ణ, గంధం సారయ్య, కాంగ్రెస్ నాయకులు ఎలవేన రాజేందర్, బిక్కినేని సంపత్‌రావు, నవీన్, అంబాల రమేష్, సంపత్, ఉప సర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/టేకుమట్ల:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలంలోని దుబ్యాల, పెద్దంపల్లి, రామకృష్ణపూర్(వి), బోర్నపల్లి, రాఘవపూర్ గ్రామాలతో పాటు ఆయా గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, మౌళిక వసతులు కల్పన లక్ష్యంగా చేపడుతున్న వివిజి రామ్ పనుల సమర్థవంతమైన నిర్వహణ, అమలు తీరు తెన్నులపై గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా గ్రామ స్వరాజ్యం, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఊరి పురోగతికి గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, గ్రామ కార్యదర్శులు, గ్రామ ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షంమహాదేవపూర్:** మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కం అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతిపిత,మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్ బహాదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కోట రాజబాబు,సర్పంచ్ హసీనా బానో,అంబట్ పల్లి మాజీ సర్పంచ్ విలాస్ రావు,నాయకులు గుడాల శ్రీనివాస్, కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ దొడ్ల అశోక్,సీనియర్ నాయకుడు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస మైనారిటీ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి, వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రామ్మోహన్,బుర్రి శివరాజ్, చేకుర్తి శంకరయ్య, కోట సమ్మయ్య, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ మాసోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్ నెంబర్ వన్‌లో టీచర్ చింతల సంధ్యారాణి టి సుజాతల ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి అత్తయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతంర సర్పంచ్ పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్ చింతల సంధ్యారాణి మాట్లాడుతూ గర్భిణీగా ఉన్నప్పటి నుండి పిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు వెయ్యి రోజుల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. పోషక విలువలు ఉన్న ఆహారం ప్రతి రోజు తీసుకోవాలని పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవితాలను సాగించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శనిగరం మొగిలి, వేల్పుల లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎంను కలిసిన బస్వరాజుపల్లి సర్పంచ్



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలం బస్వరాజుపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా అజంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించేందుకు సింగరేణి సంస్థ తరుపున సహకారం అందించాలని కోరుతూ సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డిని బస్వరాజుపల్లి సర్పంచ్ చింతకుంట్ల సునీత శ్రీనివాస్, అజంతా యూత్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ రోజున నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమం వివరాలను జనరల్ మేనేజర్‌కు తెలియజేసి, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సింగరేణి తరపున సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ సునీత శ్రీనివాస్, అజంతా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మిట్టపల్లి అరవింద్, కోశాధికారి కుక్కమూడి నవీన్, మాజీ అధ్యక్షులు కుక్కమూడి అశోక్, మిట్టపల్లి అశోక్, కుక్కమూడి అజిత్, కోలుగూరి సుల్తాన్, కుక్కమూడి మహేష్, మిట్టపల్లి నిషాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పంతకాని రాజుకు జాతీయ ఫోటోగ్రఫీ బెస్ట్ ఎక్సలెన్స్ అవార్డు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రానికి చెందిన పంతకాని రాజు జాతీయ స్థాయిలో మరోసారి సత్తా చాటి ప్రతిష్టాత్మక నేషనల్ ఫోటోగ్రఫీ అవార్డును సొంతం చేసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రియోటివిటీ అండ్ కల్చర్ సౌజన్యంతో ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మెన్ తమ్మా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం 2026 సందర్భంగా జాతీయ సెండా అనే అంశంపై జాతీయ ఫోటోగ్రఫీ కాంటెస్ట్ నిర్వహించారు. ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మెన్ తమ్మారెడ్డి, ఆచార్య నాగార్జున ప్రొఫెసర్ కంచర్ల గంగాధర రావు, కమీషన్ సిఇఒ మల్లికార్జున రావు, ఎమ్మెల్సీ బొక్కా మాణిక్య వరప్రసాద్,ఏఎన్‌యూ రెక్టార్ ప్రొఫెసర్ రామినేని శివరామ ప్రసాద్ చేతుల మీదుగా అవార్డును ఘనంగా సన్మానం పొందారు.

## రోడ్లపై పశువులు.. ప్రయాణికుల్లో భయం

### కోతుల బెడదపై అధికారులు చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/కాటారం:** మండలకేంద్రంలోని ప్రధానకూడలి వద్ద రోడ్లపై పశువులు విచ్చలవిడిగా సంచరిస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాని గ్రామస్థుడు కడారి శేఖర్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.ముఖ్యంగా రాత్రి వేళల్లో పశువులు గుంపులుగా రోడ్లపైకి వస్తుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.రోజువారి జీవనంలో విద్యార్థులు పాఠశాలకు వెళ్లు క్రమంలో కోతులు దాడి చేసి గాయపరుస్తున్నాని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# సీతారామయ్యను పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్



ప్రజాపక్షం / మెదక్ : మెదక్ మండలం మాచవరం పీఏసీఎస్ చైర్మన్ సీతారామయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు.ఈవిషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి శుక్రవారం మాచవరం గ్రామానికి చేరుకుని సీతారామయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమె వెంట గ్రామ సర్పంచ్ దాసరి సాంబశివరావు, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్య రెడ్డి, మెదక్ పీఏసీఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, ర్యాలమడుగు గ్రామ సర్పంచ్ ఈగ రవి, మంబోజిపల్లి మాజీ సర్పంచ్ గంజి ప్రభాకర్, నాయకులు బైకరి.బీరయ్య, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## ఆదర్శ గ్రామంగా మారుస్తాం

ప్రజాపక్షం/ రేగోడు : ప్రజల సహకారంతో రేగోడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మారుస్తానని సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా అన్నారు. శుక్రవారం రేగోడు గ్రామ సభలో విబిజి రాంజీ పనులకు తీర్మానం చేశారు. ఫార్మేషన్ రోడ్లు ఇంకుడు గుంతలు ఊట కుంటలు విబిజి రాంజీ పథకం ద్వారా తీర్మానాలు చేశారు. రేగోడులో సండే మార్కెట్ బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని, వైకుంఠ రథం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు మంత్రి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధి ఈసీ జగదీశ్వర్, ఉపసర్పంచ్ ధనలక్ష్మి మల్లికార్జున్ వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా మాజీ కోఆప్షన్ సభ్యులు చోటు మియా గ్రామ కార్యదర్శి అరుణ్ తదితరులు ఉన్నారు

## గాంధీజీ ఆశయాలు ప్రతి ఒక్కరూ ఆచరించాలి



ప్రజావక్షం / రాంచంద్రాపురం : మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి మార్గాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని సంగారెడ్డి జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్సశ్యామ్‌రావు అన్నారు. గాంధీ జయంతి సందర్బంగా తెల్లాపూర్ డివిజన్ ఉస్మాన్ నగర్ వార్డుకార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరంలో మహాత్మా గాందీజీ చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. సత్యం,అహింస, అనే ఆయుధాలతో బ్రిటిష్, పాలనకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాదించడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్ తలారి విష్ణు ,అంతగిరిపల్లి శ్రీనివాస్, రాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి వంటి... పథకాలు అమలు చేసిన కెసిఆర్

ప్రజాపక్షం/గజ్వేల్ : కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ వంటి ప్రతిష్టాత్మక చారిత్రాత్మక పథకాలను కెసిఆర్ అమలు చేయగా, నేటితో వాటికి 12 ఏళ్లు పూర్తయినట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం గజ్వేల్ లోని కెసిఆర్ క్యాప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. గాంధీజీ కన్న కలలు, అంబేద్కర్ ఆలోచనలను కెసిఆర్ స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. అబద్దాల పునాదులపై ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వ పథకాలను తుంగలో తొక్కుతున్నట్లు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు విసుగు చెందగా, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రజలకు



శాపంగా మారిందని, కనీసం రైతులకు కరెంటు అందించలేని దుస్థితిలో ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, పట్టణ పార్టీ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు, నాయకులు ఖాజా విరాసత్ అలీ, బొగ్గుల స్వప్న సురేష్, కాముని మురళి, కప్ప మమతా పోచయ్య, గుంటుకు రాజు, కనకయ్య, అహ్మద్, స్వామి చారి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్ర ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

ప్రజాపక్షం/కొమురవెల్లి ; మహాత్మా గాంధీజీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్ర ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ అన్నారు. గాంధీజీ, శాస్త్ర జయంతి సందర్భంగా శుక్రవారం కొమురవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి, శాస్త్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, గాంధీజీ సత్యం, అహింస, శాంతి, సోదరభావం మార్గాలను ప్రపంచానికి చాటారని అన్నారు. లాల్‌బహదూర్ శాస్త్ర నిరాడంబరత, నిజాయితీ, దేశభక్తి, కర్తవ్యనిష్ఠకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ‘జై జవాన్‌జై కిసాన్’ నినాదంతో సైనికులు, రైతుల ప్రాధాన్యాన్ని చాటిచెప్పారని తెలిపారు. మహనీయుల ఆశ



యాలను నేటితరానికి అందిస్తూ సమాజ, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లింగంపల్లి శ్రీనివాస్, గొల్లపల్లి శ్రీనివాస్, బొచ్చు ఎల్లయ్య, మంజా బాలరాజు, బొంగు అంజిరెడ్డి, లింగంపల్లి కనకరాజు, స్వాములపల్లి రమేష్, ఏర్పుల రాజు, పొతుగంటి రవి, పబ్బోజు రాములు చారి, కానుగుల బాబు, లింగంపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## “మరువలేని మహాత్ములు గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిలు”

ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : “క్రమ శిక్షణ ఐకమత్యం దేశానికి నిజమైన బలం” మన దేశం యొక్క స్వాతంత్ర్యాన్ని కాపాడడం కేవలం సైనికుల పని మాత్రమే కాదు, ఇది మొత్తం దేశం యెక్క కర్తవ్యం అని చాటిచెప్పిన వ్యక్తి ఒకరైతే, అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన స్వాతంత్ర్య సమరయోధుడు మరొకరు. శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, మన జాతిపితి మహాత్మాగాంధీ ఇద్దరు స్వాసంత్ర సమరయోధుల దేశం మరువలేని మహాత్ములు అని ధూల్మిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీలా జగన్మోహన్ రెడ్డి, బైరాన్‌పల్లి సర్పంచ్ బర్మ రాజమల్లయ్య ధూల్మిట్ట మండల తహశీల్దార్ శ్యామ్, నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కొండూరి సతీష్ కుమార్,లు



అన్నారు. గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిల పుటిన రోజైనా అక్టోబర్ 2ను ఉమ్మడి మద్దూరు, ధూల్మిట్ట మండలాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లతో పాటుగా మండల అధికారులు, కుల సంఘాలు, యూవజన సంఘాల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ధూల్మిట్ట నాయిబ్రాహ్మణ సేవాసంఘం ఆద్వర్యంలో లాల్‌బహదూర్ శాస్త్రి, గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## బాపూజీ సేవలు యువతకు స్ఫూర్తిదాయకం

ప్రజాపక్షం/గజ్వేల్ ; పూజ్య బాపూజీ సేవలు చిరస్మరణీయమని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్ర జయంతి వేడుకలను శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం, దేశ అభివృద్ధికి బాటలు వేసిన, వారు అందించిన సేవలను గుర్తు చేశారు. వారు ఇచ్చిన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గాంధీజీ అందించిన అహింసా సిద్ధాంతం, శాంతి మార్గం ఎప్పటికీ ఆదర్శనీయమని స్పష్టం చేశారు. భారతమాత ముద్దుబిడ్డలు, మహోన్నత నాయకులైన మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రల జీవితాలు ఆదర్శనీయమని, నేటి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. వారి బాటలో నడుస్తున్న టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కవిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కంకణ బద్ధులై పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పట్టణ అధ్యక్షుడు కూరాకుల శ్రీకాంత్, నాయకులు లింగని రాజు, కుమార్, కైలాస ప్రశాంత్, నరేష్ చారి, అడ్వకేట్ నర్సింలు, వెంకటదేవ్, ప్రవీణ్, చందు, రమేష్, స్వామి, సత్యం, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలట అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/మనోహరాబాద్ : మనోహరాబాద్ మండలం పాలట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ నీలం సాయికుమార్ గౌడ్, పాలకవర్గ సభ్యులతో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు,



గర్భిణులకు,బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహార వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేస్తున్న పౌష్టికాహార పదార్థాల వివరాలను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సదుపాయాలు అర్హులైన వారందరికీ సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీలం సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు, శారీరక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, నాయకులు, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులను అరికట్టడంలో పాలకులు విఫలం

ప్రజాపక్షం/మెదక్ : దళితులపై జరుగుతున్న దాడులు, కులవివక్షను అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యం. అడివయ్య అన్నారు. కెవిపిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయం వద్ద పతాకాన్ని జిల్లా కార్యదర్శి కె. నిరంజన్ దాసు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలతో కెవిపిఎస్ నిరంతరం పోరాడుతోందన్నారు. దళితుల హక్కుల పరిరక్షణ, కులవివక్ష నిర్మూలన, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు.

## సీస్సి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

ప్రజాపక్షం/రేగోడు : మండల కేంద్రంలోని గాంధీ జయంతి సందర్భంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సిఎస్సి జిల్లా మేనేజర్ రాజు ఆధ్వర్యంలో స్వచ్ఛత సిఎస్సి స్వేచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు జిల్లాలోని సిఎస్సి కేంద్రాల్లో, పరిసరాల్లో వీ ఎల్ ఈ పరిశుభ్రత పాటించారు. రేగోడు సిఎస్సి కేంద్రం వద్ద స్వచ్ఛ హి సేవలో పాల్గొని రోడ్లు శుభ్రం చేశారు ఈ కార్యక్రమంలో జగిర్యాల మాజీ సర్పంచ్ నర్సింలు, వీరప్ప, వీఎల్ఈ గోవింద్ జైన్, ఆంజనేయులు రాములు, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు

## నీటి సంరక్షణలో గొల్లపల్లికి ప్రత్యేక గుర్తింపే లక్ష్యం

ప్రజావక్షం / కొండాపూర్ : నీటి సంరక్షణ గ్రామాభివృద్ధి ప్రదాన లక్ష్యంతో పనిచేస్తానని గొల్లపల్లి సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల పరిదిలోని గొల్లపల్లి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి గ్రామస్థులు ఘనంగా నివాళులుఅర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఏడిపి రాజు ఏపిఓ వీరప్ప, ఈసీ గణేష్, టీఏ సాయిలు ,హాజరయ్యారు. ఈసందర్బంగా అధికారులు మాట్లాడుతూ ఉపాది హామి పథకం కింద సుమారు 375 రకాల పనులను గ్రామంలో చేపట్టవచ్చని తెలిపారు. ఈ సందర్బంగా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామస్థులు పంచాయతీ పాలకవర్గం సహకారంతో గ్రామంలో నీటి సమస్యలు తలెత్తకుండా అందరం దృఢ సంకల్పంతో పనిచేసి రాబోయే తరాలకు నీటి సమస్యలను తలెత్తకుండా వీలైనంత వరకు ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు, నిర్మించుకొని గ్రామానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తో పాటు కోటి రూపాయాల అవార్డును గెలుచుకొని గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.

## ఘనంగా సేవా సంకల్ప్ అభియాన్

ప్రజావక్షం / కొండాపూర్ : ప్రదాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని కొండాపూర్ మండలం గొల్లపల్లి లో బిజేవైఎం ఆద్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ నిర్వహించారు. మండల అద్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆద్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అద్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదానం స్వచ్ఛ భారత్ అంగన్‌వాడి సిబ్బంది సత్కారం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్పాండే ,జిల్లా ఉపాద్యక్షుడు ఎల్లయ్య, సీనియర్ నాయకులు హన్మంత్‌రెడ్డి, బిజేవైం మండల అద్యక్షుడు వెంకట్‌రెడ్డి, భవాని ,శివశంకర్ రెడ్డి , గ్రామ బిజేపి నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మరో 10 ఏళ్ల వరకు... రేవంత్ సర్కార్‌కు డోకా లేదు

ప్రజాపక్షం/గజ్వేల్ : సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుండగా, 10 ఏళ్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి డోకా లేదని గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం అంబర్ పేట, మీనాజీపేట, మక్త గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కమిటీలు ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని కెసిఆర్ దివాలా తీయించినప్పటికీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూ రెండు లక్షల పంట రుణమాఫీ, సన్నధాన్యానికి రూ 500 ల బోనస్, సన్న బియ్యం పంపిణీ, రూ.5 లక్షల వ్యయంతో నిర్మాణం తదితర పథకాలు పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు వివరించారు.

## గాంధీజీ చూపిన బాటలో ప్రయాణించాలి

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** ప్రతి ఒక్కరూ గాంధీజీ చూపిన మార్గంలో ప్రయాణించాలని అచ్చంపేట గ్రామ సర్పంచ్ నీరుడి తుల్చమ్మ బిక్షపతి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధి లోని అచ్చంపేట గ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గాంధీజీ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్, కార్యదర్శి శ్రావణి, సింధుజ, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, ఆశా వర్కర్ రాణి, ఫీల్డ్ అసిస్టెంట్, వార్డు సభ్యులు కృష్ణ,ప్రవీణ్, నర్సమ్మ, వరమ్మ, గ్రామ పెద్దలు నర్సయ్య, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జెసిబి.. బైక్ ఢీకొని ఇద్దరు మృతి

**ప్రజాపక్షం/పాపన్నపేట :** జేసీబీ, బైక్ ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన గురువారం రాత్రి పాపన్నపేట శివారులో చోటుచేసుకుంది. ఏఎస్సై తుక్కయ్య తెలిపిన వివరాల ప్రకారం టేపకారం మండలం కాదులూరు గ్రామానికి చెందిన మొల్ల దస్తగిరి (23), మారిగారి బాబు (23) కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. గురువారం ఇద్దరూ మెదక్ వెళ్లి పనులు ముగించుకుని రాత్రి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా పాపన్నపేట శివారులో జేసీబీ బైక్ ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో దస్తగిరి, బాబుకు తల, శరీర భాగాలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

## గుండె పోటుతో మండల విద్యాధికారి మృతి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల విద్యాధికారిగా గత ఏడు నెలలుగా సేవలందిస్తున్న శ్రీనివాస్ రెడ్డి (58) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందినట్లు స్థానిక ఉపాధ్యాయులు తెలిపారు. ఇంట్లో ఉండగా ఛాతీలో నొప్పి రావడంతో ఒక్కసారిగా కుప్పకూలారు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అంత్యక్రియలు సిద్దిపేట జిల్లా ఇరుకోడు లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజ

**ప్రజాపక్షం/చేర్యాల:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయి రోజులు పూర్తి చేసుకున్నందున ఇచ్చిన హామీలన్నీ విజయవంతంగా నెరవేరుస్తు 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మరియు మండల అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, మంజె మల్లేశం ఆద్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 10 ఏళ్ల కాలంలో కెసిఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినప్పటికీ ఎన్ని కష్టాలు ఎదురైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళ, యూత్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

# గాంధీజీ స్ఫూర్తితో పేదల అభ్యున్నతికి పాటుపడుతున్న కాంగ్రెస్

**ప్రజాపక్షం/గజ్వేల్ :** అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్యం తెచ్చి పెట్టిన పూజ్య బాపూజీ మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం కోసం తపించినట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు అంక్షారెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ లో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని వారు మాట్లాడారు. సత్యం, అహింస, స్వచ్ఛత పూజ్య బాపూజీ లక్ష్యం కాగా, దేశాన్ని ఐక్యమత్యంగా ముందుకు నడిపించి బ్రిటిష్ పాలకుల మెడలు వంచి దేశ ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందించినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా ఆయన ఇచ్చిన స్ఫూర్తితో కాంగ్రెస్ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతూ అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు చెప్పారు. పేదరికం లేని సమాజ నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాగా, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయితే కేంద్రంలోని బిజెపి సర్కార్ ను గద్దె



దించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయడంతో పాటు ప్రధాని మోడీ చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ఓటు చోరీ, అవినీతి, అక్రమాలపై ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు, ముఖ్యంగా రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా కంకణ బద్ధులై పార్టీ శ్రేణులు నడుం బిగించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, రాష్ట్ర కార్యదర్శి నాయినీ యాదగిరి, నేతలు సారిక శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, గుంటుకు శ్రీనివాస్, సమీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**ప్రజావక్షం / సంగారెడ్డి :** మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారయణ జన్మదిన వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు మాద్రి వృథ్వీరాజ్ పాల్గొన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, సత్తన్న అభిమానుల ఆద్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయుకులు ఎండిఆర్ పౌండేషన్ కో పౌండర్ మాద్రి వృథ్వీరాజ్, పాల్గొని కేక్ కట్ చేసి సత్తనన కు జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. తరువాత నిర్వహించిన సేవా కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వారికి పండ్లను పంఫిణి చేశారు. అనంతరం పటా



న్‌చెరు ఎండిఆర్ పౌండేషన్ కార్యాలయంలో మాజీ సర్పంచ్ దేవేందర్ రాజు తో కలిసి గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తన్న అభిమానులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పరిరక్షణకు రైతు కృషిచేయాలి

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ధూల్మిట్ట మండలం బైరాన్‌పల్లి గ్రామంలో జల సంరక్షణకు ప్రత్యేక గ్రామసభ ద్వార సర్పంచ్ బర్మ రాజమల్లయ్య పాలకవర్గంతో కలసి పిలుపునిచ్చారు. విబిజీ రామ్ జీ పథకం ద్వార ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జాలాలు అడుగంటి పోవడంతో నీటి సంరక్షణకు గ్రామంలోని ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, రైతులు ఫామ్ పాండ్లు, బోర్ రీఛార్జ్, కమ్యూనిటీ సోక్‌పిట్స్ ఏర్పాటు చేసుకునేట్లుగా ప్రతి ఒక్క రైతు బాధ్యతగా వారివారి భూముల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇందుకు అధికారులు కృషి చేయాలని బైరాన్‌పల్లి గ్రామ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య గ్రామ పాలకవర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానించారు. అంతకు ముందు గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛత హే కార్యక్రమంలో భాగంగా గాంధీజీ విగ్రహానికి పాలకవర్గం, గ్రామస్థులతో కలసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ పంచాయితీ సిబ్బందిని సన్మానించి,



గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విబిజి రాంజీ పథకం సహకారంతో గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని ప్రతి వార్డు సభ్యులు వారివారి వార్డుల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఇలా బైరాన్‌పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు గ్రామ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య, పాలకవర్గం సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తెలిజురి సిద్దులు, పంచాయితీ కార్యదర్శి కట్కూరి రాజు, వివో అధ్యక్షులు, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి

**ప్రజాపక్షం/కొమురవెల్లి :** కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామంలో గాంధీజీ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక గ్రామసభ పీపుల్స్ ప్లాన్ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛత, ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామంలోని ప్రజల అవసరాలను గుర్తించి, వారి అభిప్రాయాలు మరియు సూచనల ఆధారంగా గ్రామాభివృద్ధి ప్రణాళికను రూపొందించుకోవాలని తెలిపారు. ప్రత్యేక గ్రామసభలో 16వ ఆర్థిక సంఘం నిధులు (202631), VBG RAM



G పథకం, స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) అభివృద్ధి, జల్ జీవన్ మిషన్/మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సదుపాయాలు, క్యాచ్ ది రైన్ ద్వారా వర్షపు నీటి సంరక్షణ, ఓడిఎఫ్ ప్లస్‌స్వచ్ఛ గ్రామ కార్యక్రమాలు, పాఠశాలలుఅంగన్‌వాడీలుప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి తదితర అంశాలపై గ్రామసభలో చర్చించారు.

## రేషన్ కార్డుల పంపిణీ చేసిన కౌన్సిలర్

**ప్రజావక్షం / సంగారెడ్డి :** సంగారెడ్డి పట్టణంలోని 34 వార్డు సర్వసతి నగర్ లో ఉన్న రేషన్ ఫాఫ్ నెంబర్ 47 లో లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం 34 వార్డు కౌన్సిలర్ సమీన్ బేగం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కాలనీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీదర్, మహేంద్ర రేషన్ డీలర్ సంతోష్, భాషా అంజాద్ ఖాన్, గౌస్, ఇంతియాజ్, అశోక్ చారి రేణుక శారదా సుల్తానా రేషన్ కార్డు లబ్దిదారులు పాల్టొన్నారు.



## నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**ప్రజాపక్షం/చేర్యాల :** ఆపదలో నిరుపేదల కుటుంబాలకి అండగా నిలువడమే కాకుండా వైద్యం కోసం అన్ని రకాలుగా భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎంఎల్‌ఏ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. చేర్యాల మండలంలోని పలు గ్రామాలకు చెందిన నిరుపేదలు పలు అనారోగ్య సమస్యలతో వైద్యానికి పెద్ద మొత్తంలో కర్చులు కావడంతో తీవ్ర బ్బందికి గురౌతున్నారని స్థానిక నాయకుల అభ్యర్థనతో మాజీ ఎంఎల్‌ఏ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిను సంప్రదించగా వెంటనె స్పందించిన కొమ్మూరి వారి గురించి ముఖ్యమంత్రితో మాట్లాడి సిఎంఆర్‌ఎఫ్ ద్వార, 3 లక్షల 42వేల రూపాయలను మాజీ ఎంఎల్‌ఏ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మాజీ ఎంఎల్‌ఏ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏడుపాయల మాజీ డైరెక్టర్ నాగప్ప మృతి పార్టీకి తీరని లోటు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ఏడుపాయల దేవస్థానం మాజీ డైరెక్టర్ నాగప్ప మృతి పార్టీకి, తీరని లోటుని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం.పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో నాగప్ప శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పద్మా దేవేందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి వేరువేరుగా ముద్దాపూర్ గ్రామానికి చేరుకుని నాగప్ప పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నాగప్ప చురుగ్గా పాల్గొన్నారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ బలోపేతానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలకు అండగా నిలిచారని అన్నారు. నాగప్ప కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు పద్మా దేవేందర్ రెడ్డి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు.



## విద్యార్థుల్లో... దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావం పెంపొందించాలి

**ప్రజాపక్షం/గజ్వేల్ :** విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించాలని, ఎన్సిసి క్రెడిట్లకు భద్రత అంశాలపై శిక్షణ ఇస్తామని లెఫ్టినెంట్ కల్నల్, ఆర్మీ ఉన్నతాధికారి జావిద్ హుస్సేన్ స్పష్టం చేశారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెంటిమెరిస్ ఉన్నత పాఠశాలలో ఎన్సిసి శిక్షణ శిబిరాన్ని పాఠశాల బాధ్యులు గోపు ఇన్నారెడ్డితో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశ రక్షణలో యువత, విద్యార్థుల పాత్ర ఎంతో కీలకం కాగా, విద్యార్థి దశ నుండే వారిలో నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా హింసా పద్ధతులు వీడి గాంధీయ మార్గంలో నడవాలని అన్నారు. 600 మంది ఎన్సిసి కేడెట్లతో కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ చేపట్టగా, ఈనెల 10వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కేడెట్లకు డ్రిల్, ఫైరింగ్, ఫీల్డ్‌క్రాఫ్ట్, అడ్డంకుల శిక్షణ, భద్రతా విధానాలు తదితర అంశాల్లో శిక్షణ అందిస్తామని చెప్పారు. క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మ విశ్వాసం, జట్టు స్ఫూర్తి, సమయ పాలన, బాధ్యతాయుత భావన పెంపొందించే విధంగా శిక్షణ కార్యక్రమం ఉంటుందని స్పష్టం చేశారు. భారత సాయుధ దళాల్లో చేరాలనుకునే కేడెట్లకు వివిధ విభాగాల్లో అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఇంటర్‌యూనిట్ కాంపిటీషన్ నిర్వహించనుండగా, ప్రతిభ కనబరిచిన కేడెట్లు తదుపరి స్థాయి ఎంపికలకు అర్హత సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. ఐక్యత మరియు క్రమశిక్షణ అనే ఎన్సిసి నినాదాన్ని ఆచరణలో పెట్టేలా నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరం యువ కేడెట్లలో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ స్ఫూర్తి, సేవాభావం పెంపొందిస్తుందని వివరించారు.



# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు







**ప్రజాపక్షం/ సిద్దిపేట :** మహాత్మాగాంధీజీ బోధించిన సత్యం, అహింస, శాంతి, సహనం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే జాతిపితకు అందించే నిజమైన నివాళి అని జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో డిఆర్వో పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ అనుసరించిన అహింసా మార్గం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. భావితరాలకు గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రఫిక్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అనుసరించిన శాంతి,అహింస,సత్యం,నిజాయితీ మార్గాలు నేటి సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం / మెదక్ :** మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా మెదక్ పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడంతో పాటు శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా స్మరించుకున్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా నాయకులు కలికి నాగరాజు, లోకేష్, బజ్జూరి బిక్షపతి, 21వ వార్డు కౌన్సిలర్ పబ్బా రాజమణి లక్ష్మ ణ్, అల్లం మధు, బెండల స్వామి, అంకం శ్రీను, నల్లాల విజయ్, ఐతారం సంగీత, గంగ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి రోజున రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 'డ్రై డే' ప్రకటించింది. మద్యం, కల్లు విక్రయాలపై కఠిన నిషేధం అమలులో ఉంటుంది. నిబంధనలు ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నప్పటికీ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిజాంపేట మండలం నార్లాపూర్ గ్రామంలో శుక్రవారం కల్లు విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. మహాత్ముని అడుగుజాడల్లో నడవాల్సిన రోజే నిబంధనలను పక్కన పెట్టి కల్లు కాంట్రాక్టర్ దర్జాగా దుకాణం తెరిచి కల్లును అమ్మారు. ఉదయం నుంచే కల్లు ప్రియులు దుకాణం వద్దకు చేరుకోవడంతో సాధారణ రోజుల్లో లాగే అమ్మకాలు కొనసాగాయి. గాంధీ జయంతి రోజున కూడా బహిరంగంగా విక్రయాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అధికారులకు తెలిసే జరుగుతోందా, లేక వారి కన్నుగప్పి కాంట్రాక్టర్ ఈ వ్యవహారం నడుపుతున్నారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. డ్రై డే నిబంధనలను బొందపెట్టిన కల్లు కాంట్రాక్టర్‌పై ఎక్సైజ్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు గాంధేయ వాదులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ఎక్సైజ్ సీఐ నరేందర్‌ను వివరణ కోరగా ఈ విషయమై దర్యాప్తు చేసి, గాంధీ జయంతి రోజు కల్లు విక్రయం జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్ గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు.సత్యం, అహింస, శాంతి మార్గాల్లో గాంధీజీ చూపిన బాటను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘరి నర్సింలు, బిజెపి నాయకులు కాల రాములు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మహాత్మా గాంధీ చూపిన అహింస,సత్యాగ్రహ మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని చెట్ల గౌరారం గ్రామ సర్పంచ్ చింతకింది దివ్య శ్రీహరిగౌడ్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మనోహరాబాద్ మండలంలోని చెట్లగౌరారం గ్రామ ప్రధాన రహదారిపై ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి శుక్రవారం ఆమె పాలకవర్గ సభ్యులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ సేవలను, దేశానికి ఆయన అందించిన స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మండలంలో గాందీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రేస్, బిఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా గాందీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్బంగా కౌన్సిలర్ గజవాడ నాగరాజు, సొసైటీ చైర్మెన్ బాదె చంద్రం, మాజీ మున్సిపల్ చైర్మెన్ పల్లె జితెందర్‌గౌడ్‌లు మాట్లాడుతూ గాందీజీ ఆశయాలకు నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు రవినాయక్, పుట్టి సందీప్, దేవుని రంజిత్, కోఅప్షన్ సభ్యులు దేమె యాదగిరి, కాంగ్రేస్ పార్టీ నాయకులు పోచమ్మల గణేష్, దాకి స్వామి, చింతల స్వామి,బొర్ర అనిల్, హైమద్, నవాత్ మహేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రేగోడు :** మండలంలోని ఆయా గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలు జరిగాయి రేగోడు గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు వేరు వేరుగా వేడుకలు జరిపారు

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని మనోహరాబాద్ మండలంలోని పాలాట గ్రామంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ నీలం సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన కూడలిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మాగాంధీ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ సుభాష్ గౌడ్ హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రావణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు పూల అర్జున్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండపాక:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్‌లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బాలకృష్ణ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ అహింస, సత్యం, శాంతి మార్గాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండపాక:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కొండపాక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలోని చిల్డ్రన్స్ పార్కులో శ్రమదానం నిర్వహించారు. కొండపాక గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు పండ్లను పంపిణీ చేశారు. గాంధీజీ చూపిన సేవా, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కొండపాక మండల ఇంచార్జి సిద్ధి రాములు, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బైరు ప్రణీత్ రెడ్డి, మండల అధ్యక్షులు మంచాల కనకరాములు, కొండపాక గ్రామ శాఖ అధ్యక్షులు జంజిరపు నర్సింలు, గ్రామ ఉపసర్పంచ్, తాజా మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజుగౌడ్, ఉపసర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లు పాలకవర్గ సభ్యులతో కలిసి మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జయంతి వేడుకల్లో భాగంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఖాజా మొయినుద్దీన్, సురేష్,స్వామి, సత్యనారాయణ, కృష్ణ, మల్లేష్, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జోన్నోజి రంగాచారి, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, నాయకులు, గ్రామస్తులుపాల్గొన్నారు.

**ప్రజావక్షం / సంగారెడ్డి:** సంగారెడ్డిలోని జిల్లా గ్రంథాయల సంస్థ అద్యక్షుడు జి అంజయ్య ,కారదర్శి యం మనోజ్ కుమార్ ఆద్వర్యంలో మహాత్మ గాందీ జయంతి సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్బంగా వీరు మాట్లాడుతూ అహింసను ఆయుధంగా ,సత్యమే మార్గంగా చేసుకుని కోట్లాది భారతీయుల్లో స్వాతంత్ర్య సూర్తిని నింపి సత్యం,అహింస, సహనం, మానవత్వం, సామాజిక బాద్యత వంటి మహోన్నత విలువలను అచరించి వాటి శక్తిని ప్రపంచానికి చాటిన మహాత్మా గాంధీ జీవితం యావత్ మానవాళికి స్పూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటర్ క్లబ్ సభ్యులు గ్రంథాలయ సిబ్బంది సీనియర్ సిటిజన్స్ పాఠకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట మున్సిపాలిటీలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ చిత్రపటానికి నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, మున్సిపల్ ఏఈ చంద్రమౌళి, కౌన్సిలర్లు బీరం భరత్ రెడ్డి, మాదాసి రవి, భూక్య మాతృ రాథోడ్, హన్మకొండ శ్రీధర్, వేల్పుల శ్రీలత, దొంగల రజిత, రాయిడి కీర్తి దశ్యంత్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావక్షం / సంగారెడ్డి :** మహాత్మ గాందీ జయంతి సందర్బంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాందీ చిత్రపటానికి ఎమ్మెల్యే చింతప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి విజేందర్‌రెడ్డి ,డాక్టర్ శ్రీహరి సునీల్, మండల పార్టీ అద్యక్షుడు విఠల్, చీల మల్లన్న మాజీ జడ్పిటీసి పాండు కౌన్సిలర్ ధశరథ్, రెడ్డి, శ్రవణ్‌రెడ్డి, పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

**ప్రజావక్షం / చౌటకూర్:** మహాత్మా గాంధీ జయంతిని పురష్కరించుకొని శుక్రవారం శివ్వంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మల్లిఖార్జున గౌడ్ అద్యక్షతన ఉదయం 10 గంటలకు సమావేశం జరిగింది. ఈ గ్రామ సభలో 202627 సంవత్సరానికి సంబందించిన పిపిసి అంశాలు ,2027 28సంవత్సరానికి గ్రామాభివృద్ధి ప్రణాళిక (జిడిడిపి)రూపకల్పన ,ఘన వ్యర్థాల నిర్వహణ, నిబందనలు 2026 జిపి ఎస్‌ఎపి. విజిపిపి ప్రణాళికలపై చర్చించారు. అలాగే విబి జి. ఆర్ఎఎంజి పథకం జల్ జీవన్ మిషన్ మహిళలు, పిల్లల సంక్షేమం డే ఎన్‌ఆర్ఎల్‌ఎం గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చ జరిగింది. సర్పంచ్ అనుమతితో ఇతర అంశాలను కూడా గ్రామ సభలో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అదికారులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు ప్రజలు పాల్గొన్నారు.





